www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 219 | శుక్రవారం | 03- 01 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజిలు : 8 | వెల : 4

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన శేరిలింగంపల్లి నాయకులు.



3

# పేదలైనా, ధనికులైనా చట్టం, న్యాయం ఒకేలా ఉండాలి



తొలిఅడుగు, హైదరాబాద్ : రాష్ట్రవ్యాప్తంగా పోలీసు స్టేషన్లలోని సిబ్బంది పనితీరు, వ్యవహార శైలిపై ఎప్పటికప్పుడు నివేదికలు సేకరించాలి. ఇందుకోసం ప్రతి పోలీస్ స్టేషన్‌కు ఒక 'క్యూఆర్' కోడ్ ఇవ్వాలి. ఫిర్యాదు చేయడానికి ఎవరైనా పోలీసు స్టేషన్‌కు వెళ్లారని అనుకుందాం. అప్పుడు అక్కడి సిబ్బంది వారితో వ్యవహరించిన విధానాన్ని తెలిపేందుకు ఈ క్యూఆర్ కోడ్ ఉపయోగపడనుంది. దానిని స్కాన్ చేయగానే.. ఫోన్‌లోనే పలు ప్రశ్నలతో కూడిన ఒక పేజీ రావాలి. సంబంధిత వ్యక్తులు తమ అభిప్రాయాన్ని అందులో నమోదు చేస్తారు. ఇలా వచ్చిన అభిప్రాయాలను క్రోఢీకరించి, వాటిపై ప్రభుత్వం ఒక నిర్ణయం.. ఆపై చర్యలు తీసుకుంటుంది" అంటూ పోలీసు శాఖ ఉన్నతాధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు. న్యాయం విషయంలో పేద, ధనిక అనే తేడా లేకుండా వ్యవహరించాలని స్పష్టం చేశారు. పేదవారైనా, ధనికులైనా ప్రభుత్వానికి అందరూ సమానమేనని, ఎట్టి పరిస్థితుల్లో న్యాయం ఏ ఒక్కరికీ చుట్టంగా వ్యవహరించకూడదని వ్యాఖ్యానించినట్టు తెలిసింది. నూతన సంవత్సరం సందర్భంగా తనను

2

- అన్నింట్లో మన రాష్ట్రం ప్రత్యేకతను చాటాలి
- ఠాణాకో క్యూఆర్ కోడ్.. స్కాన్ చేసి ఫిర్యాదులు
- వాటిని క్రోఢీకరించి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది
- ప్రభుత్వంపై ప్రజలకు ఒక భరోసాను కల్పించాలి
- పోలీసు ఉన్నతాధికారులకు సీఎం రేవంత్ దిశానిర్దేశం

## మా పౌరులను అప్పగించండి



తొలిఅడుగు, న్యూఢిల్లీ : పాక్ జైళ్లలో మగ్గుతున్న 183మంది భారత జాలర్లు, పౌరులను తక్షణమే విడుదల చేసి అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం పాకిస్తాన్‌ను కోరింది. పాకిస్తాన్ కస్టడీలో వున్న 18మంది పౌరులు, జాలర్లకు తక్షణమే కాన్సులార్ సాయం అందించాలని కూడా కోరినట్లు భారత విదేశాంగ శాఖ అధికారలు తెలిపారు. 2008లో

2

## అణు స్థావరాల మార్పిడి



తొలిఅడుగు, న్యూఢిల్లీ : భారత్, పాకిస్తాన్ తమ దేశాల్లోని అణు స్థావరాల జాబితాను పరస్పరం మార్పిడి చేసుకున్నాయి. మూడు దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయాన్ని ఈ ఏడాది కూడా పాటించాయి. ఈ విషయాన్ని భారత విదేశాంగ మంత్రిత్వ

2


## హింసను అడ్డుకోండి



2

తొలిఅడుగు, న్యూఢిల్లీ : దేశంలో క్రైస్తవులపై పెరుగుతున్న హింసకు అడ్డుకట్ట వేసేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని 400 మందికి పైగా

## ప్రకాశం జిల్లాలో భూప్రకంపనలు



తొలిఅడుగు, అమరావతి : ప్రకాశం జిల్లాలో మరోసారి భూప్రకంపనలు భయాందోళనలకు గురిచేశాయి. గురువారం మధ్యాహ్నం జిల్లాలోని రేపాయి, ముండ్లమూరు మండలంలోని

2


## డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్లు




తొలిఅడుగు, హైదరాబాద్ : నూతన సంవత్సర కానుకగా మేడ్చల్, శామీర్‌పేట వరకూ మెట్రో పొడిగింపు నిర్ణయం తీసుకున్న రాష్ట్ర సర్కారు.. మరో కీలక నిర్ణయం తీసుకుంది. కంటోన్మెంట్ ప్రాంతంలో ట్రాఫిక్ ఇబ్బందులు తీర్చేందుకు ఇప్పటికే నిర్ణయించిన ఎలివేటెడ్ కారిడార్లను డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్లుగా మార్చు చేయాలని

2

## వెయ్యి కోట్ల సైబర్ మోసం



తొలిఅడుగు, కోల్‌కతా: తమిళనాడులో సుమారు వెయ్యి కోట్ల సైబర్ మోసం జరిగింది. అయితే ఆ కేసుకు సంబంధించిన తనిఖీలు పశ్చిమ బెంగాల్‌లో

2

## ఆ విషయంలో చాలా బాధ పడుతున్నా



తొలిఅడుగు, విజయవాడ: శ్రీశ్రీ మహా ప్రస్థానం, విశ్వానాధ సత్యనారాయణ , ఇతర కవులు ఎన్నో వేదనలతో రచనలు చేశారని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఇందిరాగాంధీ స్టేడియంలో 35వ పుస్తక మహోత్సవం జరిగింది. ఇవాళ (గురువారం) పుస్తక మహోత్సవాన్ని పవన్ కల్యాణ్ ప్రారంభించారు. పీవీ

2

## మరో శుభవార్త



తొలిఅడుగు, హైదరాబాద్ : సంక్రాంతికి రైతు భరోసా ప్రారంభమవుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. త్వరలో విధివిధానాలను సబ్ కమిటీ ఫైనల్ చేస్తుందని అన్నారు. సన్నవడ్లకు రూ.500 బోనస్ ఇచ్చాం, త్వరలోనే కొత్త రేషన్ కార్డులు ఇస్తామని ప్రకటించారు. ఇవాళ (గురువారం) కోహెడ, కరీంనగర్‌లోని చిగురు మామిడిలో కార్యకర్తలతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నేతలకు మంత్రి పొన్నం ప్రభాకర్ దిశానిర్దేశం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట

2

## అవినీతి, అరాచక కాంగ్రెస్‌ను గద్దె దింపేదాక పోరాటం సాగిద్దాం



తొలిఅడుగు, హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీ తుగ్లక్ విధానాలపైన, నిరంకుశ పాలనపైన, హామీలను ఎగవేసిన మోసపూరిత ప్రభుత్వ తీరుపైన మన పోరాటం కొనసాగిద్దామని బీఆర్ఎస్ శ్రేణులకు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. పోయిన ఏడాది పాటు కాంగ్రెస్ పార్టీ పరిపాలన వైఫల్యాలను ఎండగట్టిన పార్టీ శ్రేణులకు ఒక సందేశం ఇచ్చారు. ప్రాణ సమానులైన మన బీఆర్ఎస్ తోబుట్టువు ల్లారా.. అంటూ ప్రారంభించిన కేటీఆర్, గత ఏడాది పాట చేసిన పోరాటాలను నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తూనే రానున్న

2

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక



# మా పౌరులను అప్పగించండి

మొదటిపేజీ తరువాయి కుదిరిన ఒప్పంద నిబంధనల మేరకు ప్రతి ఏటాది జనవరి 1వ తేదీన, జులై 1న ఇరు దేశాలు తమ వద్ద ఖైదీలుగా వున్న పౌర, జాలర్ల వివరాల జాబితాను మార్చుకుంటాయి. అందులో భాగంగా భారత్ అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరింది. తమ కస్టడీలో వున్న 381మంది పౌరులు, 81మంది జాలర్ల వివరాలను భారత్, పాక్‌కు అందచేసింది. అలాగే పాకిస్తాన్ కూడా తమ వద్ద వున్న 49మంది పౌరులు, 217మంది జాలర్ల వివరాలను అందచేసిందని విదేశాంగ శాఖ అధికారులు తెలిపారు. జాలర్లను వారి బోట్లతో సహా విడుదల చేసి, అప్పగించాలని భారత ప్రభుత్వం కోరింది. ప్రస్తుతం తమ జైళ్ళలో 682మంది భారతీయులు వున్నారని పాకిస్తాన్ ధృవీకరించింది. మావనతా సంబంధమైన అంశాలను ప్రాధాన్యతా ప్రాతిపదికన పరిష్కరించేందుకు భారత్ కట్టుబడి వుందని విదేశాంగ శాఖ తెలిపింది. ఈ నేపథ్యంలో తమ వద్ద వున్న 76మంది పౌరుల జాతీయతను ధృవీకరించాల్సిందిగా కూడా భారత్, పాకిస్తాన్‌ను కోరింది. వారిని పాకిస్తానీయులుగా భారత ప్రభుత్వం భావిస్తోంది.

# హింసను అడ్డుకోండి

క్రైస్తవ నేతలు, 30 చర్చి గ్రూపులు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోడీకి విజ్ఞప్తి చేశాయి. క్రిస్మస్ సీజన్ సమయంలో దేశంలోని వివిధ ప్రాంతాల్లో సమావేశమైన క్రైస్తవులను లక్ష్యంగా చేసుకొని హింస, బెదిరింపులు, అడ్డంకులు సృష్టించడం వంటి 14 ఘటనలు చోటుచేసుకోవడాన్ని వారు ప్రస్తావించారు. ఈ మేరకు పత్రికలకు ప్రకటన విడుదల చేశారు. దానిపై థామస్ అబ్రహం, డేవిడ్ ఒనెసిము, జొవాబ్ లొహారా, రిచర్డ్ హెూవెల్, మేరీ సారియా, సెడ్రిక్ ప్రకాష్ ఎస్‌జే, జాన్ దయాల్, ప్రకాష్ లూయిస్ ఎస్‌జే, జెల్వో కేహెూ, ఈహెచ్ ఖర్‌కాంగర్, అలెన్ బ్రూక్స్, కె.లొసి మావో, అఖిలేష్ ఎడ్గర్, మైకెల్ విలియమ్స్, ఏసీ మైకెల్, విజయేష్ లాల్ వంటి ప్రముఖ క్రైస్తవ నేతలు సంతకాలు చేశారు. దేశంలో క్రైస్తవుల పట్ల అసహనం, శతృత్వం పెరుగుతుండడంపై వారు ఆందోళన వ్యక్తం చేశారు. క్రైస్తవులను లక్ష్యంగా చేసుకొని 720 ఘటనలు జరిగాయంటూ ఎవెంజెలికల్ ఫెలోషిప్ ఆఫ్ ఇండియాకు సమాచారం అందిందని, గత సంవత్సరం జనవరి-నవంబర్ మధ్య నమోదైన 760 కేసులను యునైటెడ్ క్రిస్టియన్ ఫోరం నమోదు చేసిందని వారు వివరించారు. మత మార్పిడుల నిరోధక చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్నారని, మత స్వేచ్ఛకు ముప్పు పెరుగుతోందని, విద్వేష ప్రసంగాలు ఎక్కువయ్యాయని, దళిత క్రైస్తవులకు ఎస్సీ హెూదాను నిరాకరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మణిపూర్‌లో శాంతి స్థాపనకు కృషి చేయాలని వారు ప్రధానిని కోరారు. మతపరమైన మైనారిటీలను లక్ష్యంగా చేసుకొని జరుగుతున్న దాడుల విషయంలో వేగవంతమైన, నిస్పాక్షిక విచారణ జరిపించాలని క్రైస్తవ నేతలు రాష్ట్రపతి, ప్రధానికి విజ్ఞప్తి చేశారు. మత స్వేచ్ఛకు సంబంధించిన రాజ్యాంగ పరమైన హక్కులను పరిరక్షించేలా రాష్ట్రాలకు స్పష్టమైన మార్గదర్శకాలు

# ఆ విషయంలో చాలా బాధ పడుతున్నా

మొదటిపేజీ తరువాయి నరసింహారావు జీవిత చరిత్ర పుస్తకాన్ని పవన్ కల్యాణ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ ప్రసం గించారు. పుస్తక ప్రదర్శనకు మున్సిపల్ స్టేడియం ఇవ్వడం లేదని తనకు చెప్పారన్నారు. వెంటనే మంత్రి నారాయణ, అధికారుల దృష్టి కి ఈ సమస్యను తీసుకెళ్లానని చెప్పారు. పుస్తకాలు మన మైండ్‌కు శిక్షణ ఇస్తాయని.. అందుకే స్టేడియంలో శారీరక ధారుడ్య తరహాలో.. మెదడు ధారుడ్యం కోసం స్టేడియం ఇవ్వాలని చెప్పానని అన్నారు.తనకు నిలబడే ధైర్యాన్ని పుస్తకాలు ఇచ్చాయని ఉద్ఘాటించారు. తనకు ఐదో తరగతి నుంచే పుస్తక పఠనం అలవాటు అని చెప్పారు. మా అమ్మ , నాన్న వల్ల ఇది అలవాటు అయ్యిందని గుర్తుచేశారు. కోటి రూపాయలు ఇస్తా కానీ, ఒక మంచి పుస్తకం ఇవ్వాలంటే ఆలోచిస్తానని అన్నారు.తన జీవితంలో పుస్తక పఠనం లేకుంటే తాను ఏమయ్యేవాడినో అనిపిస్తుందన్నారు. తాను కోరుకున్న జీవితం పుస్తకాల్లో కనిపించిందని చెప్పారు. రవీంద్రనాథ్ ఠాగూర్ ఇంట్లో ఉండి చదివినట్లు నేనూ ఇంట్లో పుస్తకాలు చదివాను. నాకు స్వతంత్రంగా నేర్చుకోగలను అనే బలం ఇచ్చింది పుస్తకమే. నేను చదువు ఇంటర్‌తో ఆపేశాను... కానీ పుస్తకాలు చదవడం మానలేదు. నా మానసిక శక్తి బలంగా ఉందంటే పుస్తకమే కారణం. మా అన్నయ్య, వదినలు కూడా అడిగేవారు.. అమృతం కురిసిన రాత్రి పుస్తకం, నేను తొలిసారిగా కొన్నాను. కొత్త పుస్తకాల సువాసన .. మట్టి వాసన లాగా చాలా బాగుంటుంది. రాజకీయాల్లో ఇంత బలంగా నిలబడ్డానంటే పుస్తక పఠనం కారణం. కథల్లో ఉన్న భావాలు, కష్టం, నష్టంపై బాగా ఆలోచనలు చేసే వాడిని. విశ్వనాథ సత్యనారాయణ రచనలు ఆహా ఓహెూ నన్ను ఆలోచింప చేసింది. గుర్రం జాషువా ఫిరదౌసి నన్ను చాలా ఆకట్టుకుంది. ఎడ్వంచర్ అంటే బంగారం చేయడం ఎలా అనే పురుషోత్తం పుస్తకం చదివా. గోపీచంద్ రచనలు సమాజంలో మంచి చెడులు తెలుపుతాయి” అని పవన్ కల్యాణ్ తెలిపారు.

# అణు స్థావరాల మార్పిడి


మొదటిపేజీ తరువాయి శాఖ వెల్లడించింది. ఒక దేశంలోని అణు కేంద్రాలపై మరో దేశం దాడి చేయకూడదనే ద్వైపాక్షిక ఒప్పందంలో భాగంగా ఈ జాబితాను అందజేసుకున్నాయి. ఇరుదేశాలు ఏకకాలంలో ఈ ప్రక్రియ పూర్తి చేసినట్లు విదేశాంగ శాఖ తెలిపింది. ”దౌత్యమార్గాల ద్వారా భారత్, పాకిస్తాన తమ అణు స్థావరాల జాబితాను పంచుకున్నాయి. ఏకకాలంలో ఈ ప్రక్రియ పూర్తయ్యింది. కాశ్మీర్ సమస్యతో పాటు ఉగ్రవాదంపై కూడా రెండు దేశాల మధ్య జాబితా మార్పిడి జరిగింది. ఈ జాబితాను ఇలా ఇచ్చిపుచ్చుకోవడం ఇది వరుసగా 34వ సారి” విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. 1988 డిసెంబర్ 31న అణు స్థావరాలపై దాడులకు వ్యతిరేకంగా ఇరుదేశాల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం ఈ వివరాలను పరస్పరం అందజేసుకుంటున్నాయి. ఒప్పందం ఆర్టికల్-2 నిబంధన ప్రకారం ప్రతి సంవత్సరం అణు స్థావరాల సమాచారం అందజేసుకోవాలి. దీని ప్రకారం 1992 జనవరి 1 నుంచి ప్రతి సంవత్సరం అదే రోజు అణు సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకుంటున్నాయి.

# మరో శుభవార్త

మొదటిపేజీ తరువాయి ప్రకారం రూ.2లక్షల రుణమాఫీ చేశామని గుర్తుచేశారు. సంక్రాంతికి రైతు భరోసా అందుతుందని స్పష్టం చేశారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలని అన్నారు. ప్రతి కార్యకర్త పట్టుదలతో పార్టీ గెలుపు కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఖజానా ఖాళీ చేసిందని ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో ఎవరి జోక్యం ఉండదని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని అన్నారు.ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరుగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో ఎవరి జోక్యం ఉండదని మంత్రి పొన్నం ప్రభాకర్

## ప్రకాశం జిల్లాలో భూప్రకంపనలు

మొదటిపేజీ తరువాయి గ్రామాల్లో సెకన్ పాటు భూమి కంపించింది. దీంతో భయాందోళనకు గురైన స్థానికులు ఇండ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. గత నెల ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గం ముండ్లమూరు మండలంలో గత నెల 21,22వ తేదీల్లో వరుసగా ఉదయం 10.35 నుంచి 10.40 గంటల మధ్య కొన్ని క్షణాలపాటు రెండురోజులు భూమి కంపించడంతో ప్రజలు ఆందోళనకు లోనయ్యారు. ముండ్లమూరు, శింగన్నపాలెం, వేంపాటు, పెద్దఉల్లగల్లు, పసుపుగల్లు గ్రామాల్లో భూమి కంపించిందని స్థానికులు ఆందోళనకు గురయ్యారు. తాజాగా గురువారం కూడా ఇదే మండలంలోని పలు గ్రామాల్లో భూమి కంపించడం ఆందోళనకు గురి చేస్తుందని గ్రామస్థులు పేర్కొన్నారు.



# వెయ్యి కోట్ల సైబర్ మోసం

మొదటిపేజీ తరువాయి జరుగు తున్నాయి. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు బెంగాల్‌లోని 8 ప్రదేశాల్లో సోదాలు చేపడుతున్నారు. కోల్‌కతాలో పార్క్ స్ట్రీట్, సాల్ట్ లేక్, బగుహతి ఏరియాల్లో తనిఖీలు జరుగుతున్నాయి. మరో జిల్లాలోని మూడు ప్రదేశాల్లో సోదాలు చేపడుతున్నారు. సాల్ట్ లేక్ ఏరియాలో ఇవాళ జరిగిన తనిఖీల్లో.. ఈడీ అధికారులు ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. బగుహతి ఏరియాలో ఉన్న ఓ రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌లో తనిఖీలు జరుగుతున్నట్లు ఈడీ అధికారి తెలిపారు. ఈశాన్య భారత్‌కు చెందిన పలు రాష్ట్రాల వ్యక్తులు ఈ క్రైంలో పాల్గొన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

# అవినీతి, అరాచక కాంగ్రెస్‌ను గద్దె దింపేదాక పోరాటం సాగిద్దాం

మొదటిపేజీ తరువాయి రోజుల్లోనూ కాంగ్రెస్ మోసపూరిత ప్రభుత్వాన్ని గద్దెధించేదాకా పోరాటం సాగిద్దామని పిలుపునిచ్చారు. గత ఏడాది కాలంగా ఈ కాంగ్రెస్ నిరంకుశ పాలనపై గులాబీ సైనికులందరూ కనబరిచిన పోరాట స్ఫూర్తికి పేరుపేరునా ప్రతి ఒక్కరికి శిరస్సువంచి సలాం చేస్తున్నా. గెలుపు ఓటములతో నిమిత్తం లేకుండా.. క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులు కనబరిచిన కదనోత్సాహం.. రాష్ట్ర స్థాయిలో పని చేసే నాయకత్వంలో కూడా మాటలకందని స్థాయిలో కొండంత స్ఫూర్తి నింపిందని కేటీఆర్ పేర్కొన్నారు.

తెలంగాణ గ్రామ గ్రామాన ఉన్న.. గులాబీ సైనికులు రాష్ట్ర ప్రజలపక్షాన.. విరామం ఎరుగని పోరాటం చేస్తున్నారనీ, అబద్ధాల పునాదులపై అధికారంలోకి వచ్చిన ఈ తుగ్లక్ పాలన వల్ల కష్టకాలంలో ఉన్న అన్ని వర్గాల పక్షాన అలుపులేని పోరాటం చేశారని అభినందించారు. ఏడాది కాలంలో పార్టీ శ్రేణులు రైతుల పక్షాన మీరు పోరాడారు, నేతన్నల గొంతుకై మీరు నిలిచారు, మహిళా సమస్యలపై మీరు గర్జించారు, బడుగు బలహీనవర్గాల ప్రజల గళమయ్యారు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల పక్షాన సమరభేరి మోగించారు.. నిరుద్యోగుల హక్కుల కోసం కాంగ్రెస్ సర్కారును నిలదీశారు.. ఎన్నికల్లో ఇచ్చిన గ్యారెంటీల గారడీని ప్రజాక్షేత్రంలో ఎండగట్టారని కేటీఆర్ తెలిపారు.

# డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్లు

మొదటిపేజీ తరువాయి




నిర్ణయించింది. అందుకు అనుగుణంగా హెచ్‌ఎండీఏ.. డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ నిర్మాణానికి డిజైన్లు రూపొందించింది. ఈమేరకు.. శామీర్‌పేట మార్గంలో 12.1 కిలోమీటర్ల మేర.. కండ్లకోయ మార్గంలో సుమారు 4 కిలోమీటర్ల మేర డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్లను నిర్మించనున్నారు. కొత్త డిజైన్ ప్రకారం.. కింద రోడ్డు, ఆ తర్వాత ఫ్లైఓవర్, ఆ పై మెట్రో రానుంది. దేశంలో ఒక్క నాగపూర్‌లో మాత్రమే ఈ తరహా డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ ఉంది. నిజానికి గత ప్రభుత్వ హయాంలోనే ఈ మార్గాల్లో డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్ల ప్రతిపాదనలు వచ్చాయి. అయితే, అందుకు ఆ మార్గంలో రక్షణ శాఖకు సంబంధించిన 150.414 ఎకరాల స్థలం కావాలని అప్పట్లో తేల్చారు. ఆ స్థలాలను ఇస్తే అందుకు బదులుగా 500 ఎకరాలు ఇస్తామని నాటి సర్కారు కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. కానీ, కేంద్ర ప్రభుత్వం నుంచి సహకారం లేకపోవడంతో ఆ ప్రతిపాదనలు కార్యరూపం దాల్చలేదు. రేవంత్ సర్కారు కూడా నిరుడు ఈ మార్గాల్లో రెండు ఎలివేటెడ్ కారిడార్లను నిర్మించాలని నిర్ణయించింది.

# పేదలైనా, ధనికులైనా చట్టం, న్యాయం ఒకేలా ఉండాలి

మొదటిపేజీ తరువాయి కలిసేందుకు వచ్చిన వివిధ శాఖల ఉన్నతాధికా రులకు ఆయన కీలక సూచనలు చేశారు. ప్రభుత్వ ప్రాధాన్యాలతోపాటు ప్రభుత్వంపై ప్రజలకు ఒక భరోసా కల్పించేందుకు అవలంభించాల్సిన విధానాలను వివరించారు. “ట్రాఫిక్ నియంత్రణ నుంచి మహిళల రక్షణ, వర్షపు నీటిని ఒడిసిపట్టడం, డ్రగ్స్, గంజాయిని అరికట్టే అంశం వరకూ ప్రతీ విషయంలో తెలంగాణ ఒక బ్రాండ్‌గా మారాలి. అందుకోసం అందరం కలిసికట్టుగా కృషి చేద్దాం. ఇతర రాష్ట్రాలు కూడా ఏదైనా అంశంపై అధ్యయనం చేయాలంటే రాష్ట్రంవైపు చూడాలి. ఆ విధంగా రాష్ట్రాన్ని ఒక బ్రాండ్‌గా తయారు చేద్దాం” అని సీఎం రేవంత్ రెడ్డి పలు శాఖల ఉన్నతాధికారులకు నిర్దేశించారు. తెలంగాణ భవిష్యత్తు అభివృద్ధిలో శాంతిభద్రతల విభాగానిదే కీలకపాత్ర అని, ఈ విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని పోలీసు శాఖ ఉన్నతాధికారులకు సూచించారు. ముఖ్యంగా డ్రగ్స్, గంజాయి కట్టడికి మరింత పటిష్ఠ చర్యలు తీసుకోవాలని, తెలంగాణను గంజాయి లేని రాష్ట్రంగా మార్చాలని తేల్చి చెప్పారు. మహిళల రక్షణకు పెద్దపీట వేయాలని, ఇప్పటికే అందుబాటులో ఉన్న ‘షీ టీమ్’లను మరింత పటిష్ఠం చేయాలని చెప్పారు. మహిళలకు ప్రభుత్వంపై ఒక భరోసా కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను మరింతగా వినియోగించుకోవాలని సూచించారు.

హైదరాబాద్
తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

## పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీకి నూతన సంవత్సరం శుభాకాంక్షల వెల్లువ

- నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే
- ప్రజాదీవెనలతో అభివృద్ధి చేస్తానని వెల్లడి

తొలిఅడుగు, కొండాపూర్ : పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడీ గాందీకి నూతన సంవత్సర సందర్భంగా శుభాకాంక్షలు వెలువెత్తాయి. ఈ సందర్భంగా నియోజకవర్గం లోని పలువురు నాయకులు వివిధ కాలనీలోని ప్రజలు ఆయనను కలిసి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. దీంతో ఎమ్మెల్యే నివాసం వద్ద కోలహాలంగా మారింది. తన వద్దకు వచ్చిన వారిని ఆత్మీయంగా పలకరిస్తూ ఎమ్మెల్యే అరికెపూడీ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. తనపై చూపిన అభిమానానికి ఎప్పటికీ రుణపడి ఉంటానని తెలియజేశారు. నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో మరింత ఉత్సాహంగా అభివృద్ధి కోసం ప్రత్యేక కృషి చేస్తానని ఆయన వివరించారు. తనకు ఎప్పటికీ ప్రజల సహకారం ఇలాగే ఉండాలని ఆకాంక్షించారు. 2025 నూతన సంవత్సరం ప్రతీ ఒక్కరి జీవితాల్లో గొప్ప వెలుగులు తేవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ... ప్రజలందరూ గత సంవత్సరాన్ని స్మరించుకుంటూ నూతన సంవత్సరంలోకి అడిగిడుతూ ఈ నూతన సంవత్సరం ఆశలు, ఆశయాలు విజయాలు చేకూరి, సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరారు. ఈ 2025 ఆంగ్ల నూతనసంవత్సర కాలంలో మీరు నిత్యనూతన ఉత్సహాం తో, చిరునవ్వుతో ఉండాలని మీ జీవితాల్లో కొత్త వెలుగు నిండుకోవాలన్నారు. మీరు చేయబోయే ప్రతీ కార్యం లో మీకు విజయం సిద్ధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ మీకు మీ కుటుంబసభ్యులకు 2025 ఆంగ్ల నూతన సంవత్సర శుభాకంక్షాలు తెలియజేశారు. కొండాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు చాంద్ పాషా, కార్యకర్తలు, అబిమానులు, తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన శేరిలింగంపల్లి నాయకులు.



తొలిఅడుగు, శేరిలింగంపల్లి: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా శేరిలింగంపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి జహంగీర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం నగరంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి వెళ్లిన ఆయన సీఎంకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ... ప్రజా పాలనలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ద్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ పనిచేయాలని సూచించినట్లు తెలిపారు. స్థానికంగా పార్టీ పటిష్టతకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ చైర్మన్ జైపాల్, నాయకులు అలీ బాబా, ఖాజా అజీమోద్దీన్, ఆయాజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ ఉద్యమంలో చురుకుగా పాల్గొనాలి రవీందర్ యాదవ్ కు ఎమ్మెల్సీ కవిత సూచన

- ఎమ్మెల్సీ కవితకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రవీందర్ యాదవ్
- ఎన్నికలు ఎప్పుడు వచ్చినా భారాసదే అధికారం
- బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత రవీందర్ యాదవ్ వెల్లడి



తొలిఅడుగు, శేరిలింగంపల్లి: భారాస ఎమ్మెల్సీ కవితను ఆ పార్టీ సీనియర్ నేత రవీందర్ యాదవ్ గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శేరిలింగంపల్లి లోని రాజకీయ అంశాలపై కొద్ది సేపు ముచ్చటించినట్లుగా ఆయన వెల్లడించారు. బీసీ ఉద్యమంలో ముందుండి పోరాడాలని, పార్టీ కూడా అదే స్ఫూర్తితో పని చేస్తుందని ఎమ్మెల్సీ కవిత సూచించారన్నారు. తెలంగాణలో బీసీలకు కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేస్తుందన్న విషయాన్ని ప్రజలకు అర్థం అయ్యేలా కృషి చేయాలని కోరినట్లుగా రవీందర్ యాదవ్ వెల్లడించారు. ఏడాది రేవంత్ పాలనలో ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలని రేవంత్ చూశారన్నారు. చివరికి కేసీఆర్ మొదలు పెట్టిన పనులను చేస్తున్నారని వెల్లడించారు. శామీర్ పేట్, మేడ్చల్ మార్గాలలో మెట్రోను విస్తరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనతో కేసీఆర్ చేసిన మంచి పనులు చెడిపినా చెడిపోవని, వాటన్నింటిని ప్రజలు గమనిస్తున్నారని వెల్లడించారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా తెలంగాణలో వచ్చేది భారాస ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై మరింత చురుకుగా ఉండాలని కవిత రవీందర్ యాదవ్ కు సూచించినట్లు తెలిపారు. అలాగే బీసీల అంశం పై మరింత చురుకుగా వ్యవహరించాలని చెప్పారని తెలిపారు. ఖచ్చితంగా పార్టీ చేపట్టే ప్రజా ఉద్యమాలపై పోరాడుతానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## ట్రాన్స్‌పోర్టు లారీ దగ్ధం

జీడిమెట్ల,తొలిఅడుగు, : ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి ఓ లారీ దగ్ధమైన సంఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం రాత్రి జరిగింది. జీడిమెట్ల ఎస్ఐ సత్యనారాయణ తెలిపిన ప్రకారం%%% సుభాష్‌నగర్‌లోని దక్కన్ ట్రాన్స్‌పోర్టులో విజయవాడకు చెందిన లారీ(ఏపీ 16వై 6246)లో హార్డ్‌వేర్, పెయింట్స్, టిన్నర్ లోడ్‌తో బుధవారం రాత్రి 10 గంటలకు విజయవాడకు బయలుదేరింది. కిలో మీటరు ప్రయాణించగానే జీడిమెట్ల పారిశ్రామికవాడకు చేరుకోగానే ఆకస్మికంగా లారీలో మంటలు వచ్చి అగ్ని ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న జీడిమెట్ల అగ్నిమాపక సిబ్బంది రెండు ఫైర్ ఇంజన్లతో 3గంటల పాటు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదంలో లారీ సగానికి పైగా కాలిపోయింది. మంటలు చెలరేగడంతో అప్రమత్తమైన లారీ డ్రైవర్ కిందికి దిగి పరారైనట్లు ఎస్ఐ తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# తొలి విద్యా ఉద్యమ ధీర వనిత సావిత్రి బాయి పూలే

**– దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి .శంకర్**

తొలి అడుగు, చిన్నకోడూరు, జనవరి 2 : తరతరాలుగా దళిత బహుజనులకు, మహిళలకు అగ్రవర్ణ స్త్రీల కు సైతం విద్యను నిరాకరించిన మనువాదం పై తిరుగుబాటు చేసి దేశంలో మొట్టమొదటి సారి మహిళలకు దళిత, బహుజనులకు విద్యను నేర్పిన ధీర వనిత సావిత్రి బాయి పూలే ఆధునిక తొలి మహిళ ఉపాధ్యాయురాలుగా చరిత్రలో చిర స్థాయిలో నిలిచించింది. మనిషిని మనిషిగా చూడ నిరాకరించిన కుల మత వ్యవస్థ ల పునాదిగా వస్తున్న సంప్రదాయం, కట్టుబాట్లు ,అచారాలు, దేవుడు, దెయ్యాలు తదితర మూఢనమ్మకాల ముసుగులో మెజారిటీ ప్రజలకు హైందవ సంస్కృతి అక్షరాలను నిషేధించింది. అందుకే హిందుత్వానికి పునాది అయిన మనుఅధర్మ అశాస్త్రీయ వాదులు విద్యాబుద్ధులు నెర్పె దళిత ఉపాధ్యాయుల పై విద్యాలయాలలో దాడులకు తెగబడుతున్నారు. కొటగిరి మల్లికార్జన్ సార్ నుండి తుక్కుగూడ రాములు సార్ ల వరకు మతం,దేవుడు ముసుగులో తమ దౌర్జన్యాలను కొనసాగిస్తున్నారు.మాతృ దెవొ... భావ,పితృ దెవొ భావ...అచార్య దెవొ భావ అని తల్లిదండ్రులతో సమాన గౌరవం ఇచ్చె ఉపాధ్యాయులు పై అయ్యప్ప స్వాముల ముసుగులో బిజెపి,విశ్వహిందు పరిషత్,భజరంగ్ దళ్ భావాజలంతో తుక్కుగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, కాంప్లెక్స్ స్కూల్ గజిటెడ్ హెచ్ యం రాములు సార్ పై దాడి చేశారు. సావిత్రి బాయి సృష్టించిన విద్యావిప్లవం పై జరిగిన దాడిగా పరిగణించాలి. దళిత బహుజనులు,మహిళలు విద్య నెర్చుకొరదాని నాడు బ్రహ్మణులు సావిత్రి బాయి పూలే పై దాడి చెసిన వారసత్వాన్ని ఆధునిక మను వాద గుండాలు కొనసాగిస్తున్నారు.దళితులు, మహిళలు చదువుకొకుడదని,జ్ఞానాన్ని పొందవద్దని,గౌరవంగా,సమానంగా జివించడాన్ని నాటి నుండి నేటి వరకు మనువాదులు తమ దౌర్జన్యాల పరంపరను కొనసాగిస్తున్నెవున్నారు.అదె సమయంలో సావిత్రి బాయి నుండి నేటి వరకు మనువాదుల దౌర్జన్యాలను వ్యతిరేకిస్తు ప్రతిఘటిస్తునే వున్నారు.

1818 లో మహరాష్ట్ర ను పరిపాలిస్తున్న పిష్వా బ్రహ్మణ మనువాద పాలకులను మహర్ సైనికుల ఓడించిన భీమావకొరెగామ్ యుద్ద కాలంలో సరిగ్గా 194 సంవత్సరాల కింద 1831 జనవరి 3 న పేద రైతు తొటమాలి కుటుంబం లో చదువులతల్లి సావిత్రి బాయి జన్మించినది.

సావిత్రి బాయి చిన్న నాటి నుండి ధైర్యశాలి అని ఆమె జీవిత చరిత్ర చెపుతుంది. ఆడుకునె వయస్సులో ఒక పెద్ద పిల్లవాడు చిన్న పిల్ల వాడి చెతిలో వున్న గులాబీ పువ్వు గుంజుకొగ చిన్న పిల్లవాడి ఏడ్పును గమనించి పెద్ద పిల్ల వాడితో పువ్వు తిరిగి ఇవ్వు మంటె నువ్వు వాడి అక్క వా అంటే కాదు తల్లి ని అని పువ్వు తిరిగి ఇప్పించినది.చిన్న వయస్సులో లో గురి పెట్టి చింత,మామిడి కాయలను కొట్టిన గురి మనువాద పితృ స్వామ్య అగ్రవర్ణ వ్యవస్థ పై గురి పెట్టింది.పక్షుల గుండ్ల ను తింటున్న పాము ను చంపి పెద్దల ప్రశంశలను పొందింది.పెద్ద గైన తర్వాత విష నాగుపాము ల బుసగొడతున్న కుల వ్యవస్థ పై తిరగబడినది.

తొమ్మిది ఏళ్ళ వయస్సులో నే సామాజిక విప్లవ కారుడు మహాత్మా జ్యోతి రావు పూలే తో బాల్యవివాహం జరిగింది. తదనంతర కాలంలో బాల్యవివాహాలనలకు వ్యతిరేకంగా పొరాడినది. మహాత్మా జ్యోతి రావు పూలే నిర్వహించిన మహత్తర సామాజిక విప్లవొద్యమంలో భర్త భుజం భుజం కలిపి పొరాటం లో భాగస్వామ్యం అయి భర్త చాటు బార్యగా కాక సమానత్వ ఉద్యమంలో కీలక పాత్ర పొషించిచారు.విద్యలేనిదె బహుజనులకు జ్ఞానం లేదని పూలే ప్రారంభించిన సత్యశోధక్ సమాజ్ ఉద్యమంతో భాగస్వామ్యం అయి భర్త వద్ద చదువు నేర్చుకున్నది.1848 లో ఉపాధ్యాయ శిక్షణ పొంది తొలి మహిళ టిచర్ గా మారి విద్య నిరాకరించబడ్డ మహిళలకు పాఠశాలలు ప్రారంభించి విద్య నేర్పినది. 1848 జనవరి 1 నాడు పూణే మురికివాడల్లో ప్రారంభించిన పాఠశాల ల సంఖ్య 52 కు పెరిగాయి.ఇందులో దేశంలో మొట్టమొదటి సారి అస్పృశ్యులైన దళితలకు పాఠశాల ను ప్రారంభించి దళితులకు చదువు చెప్పి చరిత్ర సృషించారు.విద్యా ఉద్యమాన్ని పదునెక్కించారు. సావిత్రి బాయి బ్రహ్మణ మహిళలకు చదువు చెప్పడం జీర్ణించుకొలెని బ్రహ్మణులు పాఠశాలకు వెళ్ళె దారిలో పేడ,రాళ్ళతో కొట్టి ఆవమానించిన ధైర్యం సడలకుండా చదువు చెప్పినారు.పాఠశాలకు వెళ్ళె సమయంలో మరొక చీరను వెంట తీసుకొని పేడ పడిన చీరను మార్చుకొని మహిళలకు,బహుజనులకు విద్యను అందించారు .ఈ సమయంలో అనేక వెధింపులు దాడులకు గురైనది. నా విధిని నేను నిర్వహిస్తున్నానని ప్రకటించినది.ఒకడు నిత్యం వేధిస్తుండటంతో వాడి చెంపను చెల్లుమనిపించి దాడులను ప్రతిఘటించిన ధిరవనిత..ఇ విద్య ఉద్యమానికి అనేక మంది సహయ సహకారాలు అందించారు. భర్తలు చనిపొయిన బార్యను భర్త చితిలో నే కాల్చే అమానవియమైన విష సంస్కృతి ని ప్రతిఘటించింది.వారికి ఆశ్రయం కల్పించి తిరిగి జివితంలో నిలబెట్టారు.ఒంటరి స్త్రీల కు చదువు నేర్పారు.భర్తలు మరణించిన బార్యలకు కాన్పులు చెసి తల్లి పిల్లలను కాపాడారు. పునర్వివాహం చెసినది. 1860 లో వితంతులకు గుండు చేయబొమని క్షవరులతో సమ్మె చెసినది.స్వంత పిల్లలను కనకుండా ఒ బ్రహ్మణ అనాధ అయిన యశ్వంత్ ను పెంచి పెద్ద చెసి వైద్యుడిగా మార్చారు. 1896 లో మహరాష్ట్ర లో కరువు కటాకాలు,భయంకరమైన ప్లెగు వ్యాధి తో అల్లాడుతున్న ప్రజలకు సేవలు చేశారు 2000 వేల మంది ఆకలి తీర్చి ఆశ్రయం కల్పించారు. చివరకు ప్లెగు వ్యాధి సొకి మహతల్లి సావిత్రి బాయి పూలే కనుమూసినది. సావిత్రి బాయి జయంతి జనవరి 3 నాడు మహిళ



ఉపాధ్యాయ దినొత్సవం గా నిర్వహించాలి.ఇప్పటికె అనెక సంస్ధలు ,సంఘాలు సావిత్రి బాయి జయంతిని ఉపాధ్యాయ దినొత్సవం గా నిర్వహిస్తున్నాయి.సావిత్రి బాయి అందించిన నవ సమాజ పొరాట స్ఫూర్తి ని కొనియాడుతున్నారు. 1997 లో నాటి భారత ప్రభుత్వం సైతం గుర్తుగా తపాళ బిళ్ళలను విడుదల చెసినది.పూణే విశ్వవిద్యాలయానికి సావిత్రి బాయి పూలే పేరు పెట్టారు. సామాజిక విప్లవ కారిణి సావిత్రి బాయి పూలే బాటలో పయాణించి అసమానతలు లేని నవసమాజం నిర్మించుకొవాలి.నాణ్యమైన కామన్ విద్యావిధానాన్ని సాధించుకొవడమె సావిత్రి బాయి పూలేకు నిజమైన నివాళి అవుతుందన్నారు.

# హలో బీసీ చలో హైదరాబాద్

**– కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ పేరుతో బలహీన వర్గాలకు బలమైన వెన్నుపోటు పొడిచింది**

**– అప్పల శేఖర్ యాదవ్ బీ ఆర్ ఎస్ వి నంగునూరు మండల ఉపాధ్యక్షులు**

తొలి అడుగు, నంగునూరు, జనవరి 2 : సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జనవరి 3 శుక్రవారం ఇందిరాపార్క్ వద్ద జరిగే బీసీల భారీ సభకు బీసీ కులాలు కుల సంఘ నాయకులు పాల్గొని విజయవంతం చేయగలరు ఈ సందర్భంగా అప్పల శేఖర్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెసు పార్టీ ఆరు గ్యారంటీలలాగానే మళ్లీ తెలంగాణ బీసీలను కూడా మోసం చేయకుండా అందరం అప్రమత్తంగా ఉండాలి. స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్ ఇస్తామని కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సిద్ధరామయ్య గారి సాక్షిగా కాంగ్రేసు నాయకులు ప్రకటించింద్రు. అధికారం వచ్చిన ఆరు నెలల లోపే బీసీ కుల గణన అని చెప్పి కేవలం అసెంబ్లీ




తీర్మానంతోనే సరిపెట్టింద్రు. బీసీ కమీషన్ ఇప్పటి వరకు ఈ విషయంలో ఏం చేసిందో ఎవరికీ తెలవదు. బీసీ సబ్ ప్లాన్ జాడ లేదు.స్థానిక సంస్థలకు 42% రిజర్వేషన్ ఇవ్వడానికి చట్టపరమైన అడ్డంకులు పెద్దగా ఏమీలేవని నా భావన. ఇప్పటికే సమగ్ర కుటుంబ సర్వేలో తెలంగాణలో బీసీల శాతం 54% శాతం అని తేలింది. దాని ఆధారంగా స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ ను 42% పెంచుతూ ఒక ఆర్డినెన్సు ముందు జారీ చేయండి. చట్టం తరువాత తీసుకొద్దురు గాని. కామారెడ్డి డిక్లరేషన్ మేరకు రిజర్వేషన్లు పెంచిన తర్వాతే ప్రభుత్వం ఎన్నికలకు నిర్వహించడం పై ఆలోచన చేయాలని లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

# యోగాతో ఒత్తిడికి దూరం

**– సీఎం కప్ లో సిద్దిపేట సత్తా – యోగాసనా పోటీల్లో బంగారు పతకాలు**

**– మహిళా క్రీడాకారిణిల విజయదుందుభి**



తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, జనవరి 2: సీఎం కప్ యోగాసనా పోటీలో సిద్దిపేట యోగా క్రీడాకారిణిలు అద్భుతమైన ప్రతిభను కనబరిచారు.సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం (హైదరాబాదు) లో జరిగిన రాష్ట్రస్థాయి యోగాసన పోటీలు మంగళవారం నుంచి బుధవారం వరకు జరిగాయి . సిద్దిపేట యోగా క్రీడాకారిణిలు రెండు బంగారు పతకాలు , ఒక కాంస్య పతకంతో మెరిసారు. బుధవారం జరిగిన రాష్ట్రస్థాయి యోగాసనా పోటీల్లో సుమారు 25 జిల్లాల నుంచి పాల్గొన్న క్రీడాకారినీల నుంచి తీవ్ర పోటీని ఎదుర్కొని ఆర్టిస్టిక్ యోగాసన సీనియర్ మహిళల విభాగంలో లింగంపల్లి సింధూరి బంగారు పతకం సాధించారు. అదేవిధంగా రిథమిక్ సీనియర్ మహిళల యోగ పోటీలో ఆకారం మనిషా బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు.ట్రెడిషనల్ యోగాసనా సీనియర్ మహిళల విభాగంలో గుంటపల్లి పూజిత కాంస్య పతకం సాధించారు. సిద్దిపేట జిల్లా వ్యాస మహర్షి యోగా కేంద్రంలో వీరు సాధన చేస్తున్నారు. జాతీయ యోగా మెడలిస్టు , ప్రముఖ యోగా గురువు తోట సతీష్ సంధ్యల నేతృత్వంలో వీరు వివిధ యోగా విభాగాల్లో ప్రత్యేక శిక్షణతో రాటుదేలారు. భారత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతి సందర్భంగా పోటీలు మాత్రం జరిగాయి. విజేతలకు మెడల్స్ ప్రధాన ఉత్సవాన్ని నిర్వహించలేదు. నిర్వాహకులు విజేతలను ప్రకటించి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా యువజన క్రీడా అధికారి జయదేవ్ గారు, తెలంగాణ యోగాసనం స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నందనం కృపాకర్, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ రామ్ రెడ్డి , సిద్దిపేట జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తోట అశోక్, ప్రధాన కార్యదర్శి నిమ్మ శ్రీనివాస్ రెడ్డి విజేతలను అభినందించారు.

## డోకూరి ప్రభాకర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన వంశీచంద్ రెడ్డి

తొలిఅడుగు కల్వకుర్తి, జనవరి 02 : తలకొండపల్లి మండలం పడకల్ గ్రామ వాస్తవ్యులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి సోదరుడు కీర్తిశేషులు నరేందర్ రెడ్డి అకాల మరణం చెందడం జరిగింది. విషయం తెలుసుకొని ప్రభాకర్ రెడ్డి ని మరియు కుటుంబ సభ్యులను పరామర్శించిన మరియు పడకల్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గౌస్ కుమారుడు మరణించినందువలన అతని కుటుంబాన్ని అతన్ని పరామర్శించడం జరిగింది సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు మరియు కల్వకుర్తి మాజీ శాసనసభ సభ్యులు శ్రీ చల్లా వంశీ చంద్ రెడ్డి ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ సెల్ కార్యదర్శి మోహన్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాటా నరసింహ ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్



రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు భగవాన్ రెడ్డి జిల్లా కార్యదర్శి రవీందర్ యాదవ్ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నకేశవులు మండల మైనార్టీ అధ్యక్షులు ఆరిఫ్ మండల ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు శంకర్ మాజీ సర్పంచ్ శ్రీశైలం యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు జనార్దన్ రెడ్డితలకొండపల్లి గ్రామ అధ్యక్షులు రమేష్, యువజన కాంగ్రెస్ నాయకులు రవి, కిరణ్ రెడ్డి, జూలపల్లి శ్రీను, శేఖర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి మున్సిపల్ పరిధిలో ముమ్మరంగా అభివృద్ధి పనులు

**- మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం**



తొలిఅడుగు, కల్వకుర్తి, జనవరి 02 : కల్వకుర్తి మున్సిపాలిటీకి కేటీఆర్ గత ప్రభుత్వం లో మంజూరు చేసిన 10 కోట్ల టియుఎఫ్ఐడీసీ నిధులలో భాగంగా 13 వ వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం అదేవిధంగా పనులను నాణ్యతగా మరియు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి ఏ సి ఎస్ చైర్మన్ జనార్దన్ రెడ్డి , మాజీ చైర్మన్ శ్రీశైలం గారు, వైస్ చైర్మన్ షాహెద్ , కౌన్సిలర్లు సైదులు గౌడ్, తహేర్ అలీ, నాయకులు రామస్వామి, ప్రదీప్, మల్లేష్, వెంకటేష్,జకీర్, మొహ్మద్, మరియు కాలని వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ముఖ్యమంత్రి ని కలిసిన సిద్దిపేట కౌన్సిలర్ సాకి ఆనంద్

తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, జనవరి 2 : ఈరోజు హైదరాబాదులోని ముఖ్యమంత్రి నివాసంలో తెలంగాణ ముఖ్యమంత్రి ని కలిసి న సిద్దిపేట కాంగ్రెస్ కౌన్సిలర్ సాకి ఆనంద్ శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా ప్రజలకు ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, మీడియా సోదరులకు అధికారులకు, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ సాకి ఆనంద్ తెలిపారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సి డబ్ల్యూ సి ప్రత్యేక అహ్వానితులు వంశీచంద్ రెడ్డి:

తొలిఅడుగు, అమనగల్, జనవరి 02 : ఆమనగల్లు మున్సిపాలిటీలో విటాయిపల్లి గ్రామం లోని పుల్య నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన సి డబ్లు సి ప్రత్యేక ఆహ్వానితులు శ్రీ చల్లా వంశీచందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్రీపతి శ్రీనివాస్ రెడ్డి ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ మండల అధ్యక్షుడు జగన్ , మండల మాజి వైస్ ఎంపీపీ జక్కుఅనంత రెడ్డి , ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, మాజీ మండల అధ్యక్షుడు మంగ్లీ రాములు, టౌన్ అధ్యక్షులు మానేయ పర్వతాలు పెరుమండ్ల వెంకట్ రెడ్డి , బాల్య నాయక్ రాగ్యా ప్రసాద్, కృష్ణ నాయక్, ఖాదర్, శ్రీధర్ మాసయ్య, కొప్పు కృష్ణయ్య కొప్పు సుదర్శన్ మల్లయ్య, రవీందర్ వాటర్ బాబా మండల ప్రజా ప్రతినిధులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు ఫరీద్ , మహేష్, కొప్పు విజేందర్ కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## విమాన ప్రయాణీకులకు గుడ్‌న్యూస్

తొలిఅడుగు డెస్క్ : ఎయిర్ ఇండియా ప్రయాణీకులకు గుడ్ న్యూస్. ఇకపై విమానం ఎక్కిన అందరికీ ఫ్రీ వైఫై అందించనుంది సంస్థ. ఇంతకీ ఈ వైఫై సౌకర్యం ఎప్పటి నుంచి అందుబాటులో ఉంది. మరి ఆ స్టోరీకి సంబంధించిన వివరాలు ఎలా ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందామా మరి.? విమాన ప్రయాణికులకు ఎయిర్ ఇండియా గుడ్‌న్యూస్ చెప్పింది. ఇకపై దేశీయ, అంతర్జాతీయ విమానాల్లో వైఫై సేవలు ప్రవేశపెడుతున్నట్టు తెలిపింది. ఫలితంగా విమానాల్లో ఈ సేవలు అందిస్తున్న మొదటి విమానయాన సంస్థగా ఎయిర్ ఇండియా రికార్డులకు ఎక్కనుంది. వైఫై సేవలు అందుబాటులోకి వస్తే ఇక బడలిక లేకుండానే, సమయం తెలియకుండానే ప్రయాణాన్ని ఆస్వాదించే అవకాశం దక్కుతుంది. అయితే, ఈ సర్వీసులు శాటిలైట్ కనెక్టివిటీ, బ్యాండ్‌విడ్త్, విమానం ప్రయాణించే మార్గం, ప్రభుత్వ ఆంక్షలకు అనుగుణంగా ఉంటాయని ఎయిర్ ఇండియా తెలిపింది. విమానంలో అందుబాటులోకి వచ్చే వైఫై సేవలతో ల్యాప్‌టాప్స్, ట్యాబ్‌లెట్స్, స్మార్ట్‌ఫోన్స్‌ను ఉపయోగించుకోవచ్చు. 10 వేల అడుగుల ఎత్తున కూడా ఇంటర్నెట్ సౌకర్యాన్ని ఉపయోగించుకునే వీలు కలుగుతుంది. ప్రస్తుతం ఎయిర్‌బస్ ఏ350, ఎయిర్‌బస్ ఏ321 నియో, బోయింగ్ 787-9 వంటి న్యూయార్క్, లండన్, పారిస్, సింగపూర్ వెళ్లే విమానాల్లో ఈ సేవలను అందుబాటులోకి తెస్తారు. ఆ తర్వాత దశలవారీగా దేశీయ విమానాల్లో వైఫై సేవలు ప్రారంభిస్తారు.

## అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో వేలం పాట పాడి గెలుచుకున్న మేదరి బుచ్చయ్య

**- పడి ముట్టిస్తున్న శేఖర్ భవి**

తొలిఅడుగు, అమనగల్, జనవరి 02 : అమనగల్ మున్సిపాలిటీ పరిధిలో అయ్యప్ప కొండ దెగ్గర స్వాముల ఇరముడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.దాదాపు 50 మంది స్వాములు ఇరుముడి కట్టుకొని శభారీ బయలు దేరారు. అదేవిదంగా భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో చాలా మంది భక్తులు పాల్గొని విజయవంతం చేశారు. అయ్యప్ప భక్త బృందం గురు స్వాములు చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది.



## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రతినిధులు

తొలిఅడుగు, అమనగల్, జనవరి 02 : అమనగల్ మండలం మేడిగడ్డ తాండ గ్రామపంచాయతీ కి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కె.ఎన్.ఆర్ యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్ గురువారం కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ని హైదరాబాద్ లోని వారి నివాసంలో గురువారం నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలుపుతూ శాలువతో సన్మానించి పుష్పగుచ్చాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ 2025 సంవత్సరమంతా అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుని ప్రార్థిస్తూ విజయ్ రాథోడ్ ను



అభినందించారు. ఈ కార్యక్రమంలో అమనగల్లు మండల మాజీ వైస్ ఎంపీపీ జక్కు.అనంత రెడ్డి.మాజీ ఉపసర్పంచ్ అంజన్ రెడ్డి. మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేష్ గౌడ్ .పిఏసీఎస్ డైరెక్టర్ జగన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

వైవిధ్య భరిత భారతంలో నూతన సంవత్సర వేడుకలు

భిన్నత్వంలో ఏకత్వం సువిశాల సుందర భారత జన నందన వనం. ప్రాంతాలు, భాషలు, సంస్కృతులు, సాంప్రదాయాలు వేరైనా నా భరతమాత కంఠాన చేరిన పలు పుష్పాలు ఏరి కూర్చిన అలంకరించిన సుగంధ మాల. ఇక్కడి వైవిధ్యత స్వదేశీయులకు గర్వకారణం, విదేశీయులకు ఈర్ష్యాజనకం. ఆధునిక పాశ్చాత్య సమాజం ప్రతి ఏట ఘనంగా జరుపుకునే 2025 నూతన సంవత్సర వేడుకలు నేడు ప్రపంచవ్యాప్తంగా బహుళ ప్రచారంలోకి రావడం, భారతీయులు కూడా ఈ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించుకోవడం చూస్తున్నాం. 1582లో రోమన్ క్యాథలిక్ చర్చ్ 'పోప్ గ్రిగోరీ' స్థాపించిన గ్రిగోరియన్ క్యాలెండర్ ప్రకారం ప్రతి ఏట 31 డిసెంబర్, 01 జనవరి రోజుల్లో గడిచిన 2024 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, రానున్న 2025 నూతన సంవత్సరానికి ఆహ్వానం తెలుపుతూ వయోభేదం లేకుండా పిల్లలు, పెద్దలు అందరూ కలిసి ఆ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతున్నది. నూతన సంవత్సర దినం రోజు ప్రభుత్వ సెలవు కానప్పటికీ ఇండియాలో ఆపాలగోపాలం 31 డిసెంబర్ రాత్రి నుంచి 01 జనవరి వరకు ఉత్సవాలు, పార్టీలు, సినిమాలు చూడడం, టివీ కార్యక్రమాలను తిలకించడం, కేకులు కట్ చేయడం, రెస్టరెంట్లు/రిసార్టుల్లో గడపడం, నూతన వస్త్రాలు ధరించడం, దేవాలయాలు/చర్చిలకు వెళ్లడం, నూతన సంవత్సర వేళ పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకోవడం లాంటివి సర్వసాధారణంగా జరుగుతుంటాయి.

సువిశాల భారతంలో వివిధ వైవిధ్యభరిత నూతన సంతవత్సర వేడుకలు:

భారత దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు, ప్రాంతాలు, సాంప్రదాయాలు, భాషల 1.42 బిలియన్ల జనులు చాంద్రమాన క్యాలెండర్ ప్రకారం తమ తమ నూతన సంవత్సర పండుగలను పంటలు కోసే సీజన్లో నిర్వహించుకోవడం అనాదిగా ఆనవాయితీగా వస్తున్నది. తెలుగు, కన్నడ ప్రజలు నూతన సంవత్సర వేడుకలను "ఉగాది పండుగ" రూపంలో జరుపుకుంటున్నారు. అదే విధంగా పంజాబీలు "బైసాకీ పండుగ"ను, గుజరాతీలు "బెస్తు వరస్ పండుగ"ను, బీహార్/ఝార?ండ్లో "జూడె శీతల్"ను, ఈశాన్య రాష్ట్రాలు "బోహగ్ బిహూ పండుగ"ను, మహారాష్ట్రలో "గుడి పడ్వా పండుగ"ను, సింధీలు "చెట్టీ ఛాంద్? పండుగ"ను, కాశ్మీరీ హిందువులు "నవ తేజ్ పండుగ"ను, పార్సీలు "జెమ్షేడీ నవ్రోజి పండుగ"ను, కేరళలో "విషు పండుగ"ను, తమిళనాడులో "పుతండు పండుగ"ను, ఒడిసాలో "పాన సంక్రాంతి పండుగ"ను, అస్సాంలో "బోహగ్ బిహూ పండుగ"ను, ముస్లిమ్‌లు హిజ్రీ క్యాలెండర్ ప్రకారం తమ తమ నూతన సంవత్సర పండుగలను ఘనంగా నిర్వహించుకుంటారు. ఈ కొత్త సంవత్సర వేడుకలతో పాటు 'గ్రిగోరియన్ క్యాలెండర్' ప్రకారం 01 జనవరి రోజున కూడా "న్యూ ఇయర్ డే" వేడుకలను ఘనంగా జరుపుకోవడం విశేషం.

2024 సింహావలోకనం – 2025లో చేపట్టవలసిన సత్కార్యాల తీర్మానాలు చేసుకుందాం:

భారత దేశవ్యాప్తంగా గ్రామాల నుండి మహానగరాల వరకు నూతన సంవత్సర వేడుకలను 31 రాత్రి నుంచి 01 జనవరి వరకు నిర్వహించుకోవడం, ఏటేటా ఈ సంస్కృతి పెరిగి పోవడం, పలు సందర్భాల్లో పరిధిలో దాటడం గమనిస్తున్నాం. మనకే స్వంతమైన నూతన సంవత్సర వేడుకల నిర్వహణను నిర్లక్ష్యం చేయకుండా వాటిని ఘనంగా జరుపుకుంటూనే 01 జనవరి "న్యూ ఇయర్ వేడుక"లను కూడా జరుపుకుందాం. 2024లో మనం సాధించిన ప్రగతిని గుర్తు చేసుకుంటూ, 2024 వైఫల్యాల నుంచి గుణపాఠాలు నేర్చుకుంటూ, 2025లో మనం చేపట్టవలసిన కార్యాలను నిర్ణయించుకొని, సాఫల్య సిద్ధికి సకల శక్తియుక్తులను ఒడ్డి ప్రతి ఏటా ఆశించిన స్థాయిలో ముందడుగు వేద్దాం, మనం ఎదుగుతూ మన దేశాభివృద్ధికి ఊతం ఇద్దాం.

పెరుగుతన్న పాశ్చాత్య వింత పోకడలు:

"పొరుగింటి పుల్ల కూర రుచి"గానే ఉంటుందని, "ఘర్‌కా మర్గీ దాల్ కీ బరాబర్" అవుతున్నదని గమనించి మన సంస్కృతులను కాపాడుకుంటూనే ఇతరుల వేడుకల్లో సహితం పాల్గొందాం. మన మహానగరాలు ఢిల్లీ, ముంబాయి, కోల్‌కతా, చెన్నై, బెంగుళూరు, హైదరాబాదు లాంటి నగరాల వీధులు 31 డిసెంబర్ రాత్రి యువతతో నిండి పోవడం, బాణాసంచా కాల్చుతూ సంబరాలు చేసుకోవడం, పిచ్చి ముదిరి అతిగా ఆల్కహాల్ సేవించి వాహనాలు నడపడం లేదా నడి వీధుల్లో వికారమైన నృత్యాలు చేయడం, పబ్బుల్లో గబ్బు పనులు చేయడం లాంటి విపరీతాలను చూస్తున్నాం.

పర్వదినాలు, వేడుకలు ఆరోగ్యకరమైన వాతావరణంలో జరుపుకోవాలని, ఇతరులు అసహ్యించుకునే దుస్థితిలోకి జారవద్దని గమనిద్దాం. మన ప్రవర్తన మన వారినే ఇబ్బంది పెట్టే విధం ఉండకూడదని గమనిద్దాం.

## మాతృవియోగంతో బాధపడుచున్న డాక్టర్ చల్లాను పరామర్శించిన మాజీ మంత్రి చెల్లబోయిన వేణు.



తొలి అడుగు అంబేద్కర్ కోనసీమ, : ఆలమూరు:గత గురువారం మృతి చెందిన ఆలమూరు ప్రభుత్వ ఆసుపత్రి మాజీ చైర్మన్ చల్లా మునీశ్వరమ్మ గారికి శ్రద్ధాంజలి ఘటించి,సంతాపం తెలియజేసి ఆమె కుమారులైన ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు,మాజీ ఉపసర్పంచ్ చల్లా నానాజీ,ఉపసర్పంచ్ చల్లా లక్ష్మీభూషణం లను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మాజీ మంత్రి చెల్లబోయిన వేణు మరియు వారి కుటుంబసభ్యులు.

## రామాచలం కొండ పై ఘనంగా లక్ష దీపోత్సవం



తొలి అడుగు, టేక్మాల్, జనవరి 02 : మెదక్ జిల్లా ఆందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండల పరిధిలోని వేల్పుగొండ గ్రామంలో రామచలం కొండపై వెలసినటువంటి శ్రీ సీతారాముల దేవస్థానం నందు రుస్తుంపేట ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ రాజయోగి వెంకటస్వామి దివ్య ఆశీస్సులతో గత కొన్ని సంవత్సరాల నుండి జనవరి రెండవ తేదీన లక్షదీపారాధన కార్యక్రమాన్ని చేపట్టారు. అందులో భాగంగానే గురువారం రోజున రామాచలం గుట్టపై వెలసినటువంటి సీతారాముల దేవతమూర్తులకు అలాగే రామలింగేశ్వర విగ్రహానికి బ్రాహ్మణ పండితులచే వేదమంత్రాలతో వెంకటస్వామి చేతుల మీదగా రుద్రాభిషేకం, లక్ష పుష్పార్చన, కుంకుమార్చన, లక్ష పత్రి ఆకులచే అర్చన చేయడం జరిగింది. భక్తులు సాయంత్రం శ్రీరామ జయరామ జయ జయ రామ అనే నామాన్ని స్మరిస్తూ వివిధ ఆకారాలతో కూడిన లక్ష దీపాలను వెలిగించారు. అనంతరం స్వామివారి దీవెనలు తీసుకొని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. లక్ష దీపోత్సవ కార్యక్రమానికి వివిధ మండలాల నుండి భక్తులు యువతి యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థి దశలోనే విద్యార్థులు సైన్స్ పై పూర్తి పట్టు సాధించాలి : ఎమ్మెల్యే సత్యానందరావు

**– కొత్తపేట హైస్కూల్ లో మండల లెవెల్ సైన్స్ ఫెయిర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే**

తొలి అడుగు, బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ: విద్యార్థి దశలోనే విద్యార్థులు సైన్స్ పై పూర్తి పట్టు సాధించాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.కొత్తపేట బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి సైన్స్ ఫెయిర్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. మండలంలోని పలు గ్రామాల పాఠశాలల విద్యార్థులు రూపొందించిన పరికరాలను పరిశీలించిన ఆయన విద్యార్థులను పరికరాల పని తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని అందుకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల విజ్ఞానాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు.అందులో భాగంగానే విద్యార్థులకు ఈ ప్రభుత్వం ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. అలాగే ఈ సైన్స్ ఫెయిర్ లో పాల్గొన్న విద్యార్థులకు సత్యానందరావు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్, బూసి జయలక్ష్మి భాస్కరరావు,వీళ్ళ మారుతీ,మిద్దె ఆదినారాయణ



మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మీకు మేమున్నాం అంటూ జగ్గిరెడ్డి పై అభిమానంతో పోటెత్తిన జనం

తొలి అడుగు బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ : కొత్తపేట నియోజకవర్గం మాజీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి స్వగృహం వద్ద నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి.. ముందుగా కలియుగ దైవం వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ పండితులు అలాగే ఆలయ అధికారుల ఆధ్వర్యంలో వేదమంత్రాలతో జగ్గిరెడ్డి కుటుంబ సభ్యులకు ఆశీర్వచనం అందజేశారు. ఈ వేడుకల్లో కొత్తపేట నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, చిర్ల అభిమానులు, అధికారులు, ఉద్యోగులు,అలాగే జిల్లా నలుమూలల నుండి వేలాదిగా జనం పాల్గొని ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం ప్రజలందరికీ ఆయురారోగ్యాలు సుఖసంతోషాలు ప్రసాదించాలని కోరుకుంటూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.



## కొత్త ఏడాది రెండో రోజే షాకిచ్చిన బంగారం ధర

తొలిఅడుగు డెస్క్ : ప్రతిరోజు బంగారం, వెండి ధరలు తగ్గుతుంటాయి. ఓసారి తగ్గితే, మరోసారి పెరుగుతుంటాయి. అయితే, కొత్త ఏడాది బంగారం ధరలు షాక్ ఇస్తున్నాయి. వెండి ధర మాత్రం తగ్గింది. దేశంలో నేడు అంటే గురువారం బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం. 2024 సంవత్సరం ముగిసింది. 2025లో గోల్డ్ రేట్స్ వినియోగదారులకు షాక్ ఇచ్చాయి. కొత్త ఏడాది తొలి రోజు తగ్గిన బంగారం ధర, రెండో రోజు మాత్రం షాకిచ్చింది. ఇక వెండి ధర మాత్రం తగ్గడం విశేషం. హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, ప్రొద్దుటూరు, బెంగళూరు, ముంబై ప్రాంతాల్లో.. 22 క్యారెట్స్ 10 గ్రాముల బంగారం ధర రూ.71,510లుగా నమోదైంది. ఇక 24 క్యారెట్స్ 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 78,010కి తగ్గింది. వెండి ధర కూడా 90,400లుగా నమోదైంది.



మరి దేశంలోని పలు నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందామా..!

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక


# లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ మిలీనియం ఆధ్వర్యంలో ఆల్ ఇన్ వన్ బుక్స్ పంపిణీ

తొలిఅడుగు, జనగామ, జనవరి 02 : లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ మిలినియం ఆధ్వర్యంలో ఆల్ ఇన్ వన్ బుక్స్ పంపిణి చేశారు. కోశాధికారి బండ బిక్షపతి ఆధ్వర్యంలో లయన్ జిల్లా 320%ఖీ% పూర్వ గవర్నర్ లయన్ కన్నా పరశురాములు పుట్టినరోజు సందర్బంగా గానుగుపహాడ్ గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాల లోని 10 వ తరగతి చదువుతున్న 30 మంది విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పూర్వ రీజియన్ చైర్మన్ లయన్ ఏనుగు నర్సిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు చేయూతనిచ్చేందుకు తమ సంస్థ ఎనలేని కృషి చేస్తుందని వారు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని వారు వివరించారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు రాజేందర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వ అధ్యక్షుని యట వెంకటేశ్వర్లు, క్లబ్ సభ్యులు దాసరి సుమన్, స్థానిక ఉపాధ్యాయులు డి. శ్రీనివాస్, దుర్గాప్రసాద్, లింగారెడ్డి, నీలిమ, శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.




# మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నూనె కుమార్

తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, జనవరి 2: హైదరాబాద్ లోని మాజీ మంత్రి వర్యులు, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావును వారి స్వగృహంలో బారాస కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ కలిసి శాలువా కప్పి పుల మొక్క ను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ... ఉమ్మడి కొండపాక మండల బి ఆర్ఎస్ పార్టీ నాయకుల కు, కార్యకర్తలకు, మీడియా సోదరులకు, కొండపాక మండల ప్రజల కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారని నూనె కుమార్ అన్నారు.



# అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలకు పట్టాల కోసం 6న జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా

తొలిఅడుగు, జనగామ, జనవరి 02 : అర్హులైన పేదల అందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని –కరెంటు, మంచినీరు సౌకర్యం కల్పించాలని, రేషన్ కార్డులు అన్ని రకాల పింఛన్లు ఇవ్వాలని కోరుతూ...2025 జనవరి 6న జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ కోరారు.



అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని కరెంటు మంచినీరు సౌకర్యం కల్పించి రేషన్ కార్డులు అన్ని రకాల పెన్షన్లు ఇవ్వాలని కోరుతూ 2025 జనవరి 6 సోమవారం జనగామ జిల్లా కార్యాలయం ముందు సిపిఎం జరిగే ధర్నాను జయప్రదం చేయాలన్నారు. సంజయ్ నగర్ 16 వ వార్డు లో గురువారం కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ పాల్గొని మాట్లాడుతూ ... జనగామ పట్టణంలో ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేని పేదలందరికీ 120 గజాల స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి 15 లక్షలు ఇవ్వాలని ఇందిరమ్మ ఇండ్ల అర్హులందరికీ ఇవ్వాలని జిల్లాలో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ పట్టాలిచ్చి కనీస సౌకర్యాలు కల్పించి పేదలను ఆదుకోవాలని అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అన్ని రకాల పెన్షన్లు ఇవ్వక పది సంవత్సరాలు గడిచిన పెళ్లయిన వారి పిల్లలు సర్టిఫికెట్ల కోసం ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. జనగామ పట్టణంలో మూడో విడత ఇందిరమ్మ లబ్ధిదారులు నిర్మించుకున్న ఇండ్లకు ఇంటి నెంబర్లు వేసి కనీస సౌకర్యాలు మంచినీరు కరెంటు మౌలిక వసతులు కల్పించి అర్హులైన వారందరికీ పెన్షన్లు ఇవ్వాలని అన్నారు. జనగామ పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం ఆన్లైన్ ద్వారా ఆఫ్ లైన్ ద్వారా కలెక్టరేట్ ఆఫీస్ లో అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి ఇవ్వాలని జనగామ జిల్లా కార్యాలయం ముందు సోమవారం 6న జరిగే ధర్నాను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, శాఖ కార్యదర్శిలు ధరావత్ మహేందర్, బండ సౌందర్య, కొడిదాల అంజమ్మ, కొమ్మగాని రాజు , మాదా సుధాకర్, దారం శీను, కొడిదాల తార, అనిత, వరికుప్పల అండాలు, ఉమా గండి రమ్య మమత వర్ల తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువత కృషి చేయాలి

- రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో సత్తా చాటాలి
- తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ జక్కిడి శివచరణ్ రెడ్డి



తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, జనవరి 2 : కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువత కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ జక్కిడి శివచరణ్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం హైదరాబాద్ లోని మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజా భవన్ లో తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ జక్కిడి శివచరణ్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిచిన సంధర్బంగా దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షులు కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్, దుబ్బాక మున్సిపల్ యూత్ ఉపాధ్యక్షులు కడవెరుగు గోపి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్బంగా దుబ్బాక నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా గెలుపు పొందిన కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ ని శాలువాతో సత్కరించి అభినందించారు. యువత రాజకీయాల్లో రాణించి రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.యువతకు ఎల్లప్పుడూ తన సహాయ,సహకారాలు ఉంటాయని పేర్కొన్నారు.

# గతంలో భారత్ జాడో పాదయాత్రలో రాహుల్ గాంధీకి వినతి పత్రం ఇచ్చిన ఫలితం దక్కెనా..?

- సాక్షర భారత్ కోఆర్డినేటర్లను వెంటనే విధుల్లో తీసుకోవాలి
- భారత్ జోడోయాత్రలో రాహుల్ గాంధీకి ఇచ్చిన వినతి పత్రం కలలను నెరవేర్చాలి

తొలి అడుగు, చిన్నకోడూరు, జనవరి 2 : గతంలో భారత్ జూడో యాత్రలో రాహుల్ గాంధీకి సాక్షర భారత్ కోఆర్డినేటర్లు సంగారెడ్డిలో జరుగుతున్న భారత్ జోడోయాత్రలో భాగంగా రాహుల్ గాంధీకి సాక్షులు కోఆర్డినేటర్ల రాష్ట్ర అధ్యక్షులు సురేష్ కుమార్ , కోఆర్డినేటర్లు,రాహుల్ గాంధీకి వినతి పత్రం అందజేశారు 2018 మార్చి నెలలో కేంద్ర ప్రభుత్వం తొలగించిన సాక్షర భారత్ గ్రామ మండల కోఆర్డినేటర్లను తిరిగి వీధుల్లోకి తీసుకోవాలని లేదా ప్రత్యామ్నాయ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వినతి పత్రం సమర్పించడం జరిగింది, గతంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ మాట తప్పకుండా మీ సమస్యలపై కేంద్రం ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి కోఆర్డినేటర్లను న్యాయం జరిగేలా చూస్తామని అదే విధంగా రాబోయే మన ప్రభుత్వంలో మీకు వంద శాతం న్యాయం జరుగుతుందని చెప్పి ఒక స్పష్టమైన హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చల్ల సంతోష్ రెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ కి అనలోచిత నిర్ణయం వలన రోడ్డున పడ్డామని. తప్పకుండా కోఆర్డినేటర్లు ఆదుకోవాలని. గతంలో రాహుల్ గాంధీ గతంలో వివరాలు ఇప్పుడున్న ముఖ్యమంత్రి కి వివరించడం జరిగిందన్నారు. సాక్షర భారత్ కోఆర్డినేటర్లను ఇప్పటికైనా ఈ ప్రభుత్వం వీధుల్లోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

# ఆ అనుభూతి ఎప్పుడూ ప్రత్యేకమే..



తొలిఅడుగు, సినిమా బాలీవుడ్‌తోపాటు టూ గ్లోబల్‌స్టార్ అయ్యారు హిందీ నటి ప్రియాంక చోప్రా. ఇప్పుడు బాలీవుడ్‌లోపాటు హాలీవుడ్ ప్రేక్షకులను అలరిస్తున్నారామె. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె ఓటీటీలు, థియేటర్ల గురించి మాట్లాడారు. “ఓటీటీ, థియేటర్‌లు రెండూ ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతున్నాయి. ప్రేక్షకులకు 24 గంటలు ఎన్నో విధాలుగా ఎంటర్‌టైన్‌మెంట్ అందుబాటులో ఉంటోంది. బిగ్ స్క్రీన్ పై సినిమా చూడడం అనేది ఎప్పుడూ ప్రత్యేకమే. చీకటిగా ఉండే ప్రదేశంలో స్నేహితులు, కుటుంబ సభ్యులతోపాటు తెలియని ఎంతో మంది వ్యక్తుల మధ్యలో కూర్చొని చూస్తే సినిమా అద్భుతమైన అనుభూతినిస్తుంది. అంత పెద్ద స్క్రీన్, డిజిటల్ సౌండ్, థియేటర్ వాతావరణం అవి ప్రేక్షకులను మరో ప్రపంచంలోకి తీసుకెళ్తాయి. అందుకే ఓటీటీలు వచ్చినప్పటికీ థియేటర్ ఎక్స్‌పీరియన్స్ ఎప్పటికీ పదిలంగానే ఉంటుంది. పెరుగుతున్న సాంకేతికత సినిమా పురోగతికి ఉపయోగపడుతోంది. త్రీడీ, ఐమాక్స్‌లలో కొత్త టెక్నాలజీలు వస్తున్నాయి. ఇవి ప్రేక్షకులకు సినిమాపై ఆసక్తి పెరగడానికి ఉపయోగపడుతున్నాయి” అని అన్నారు. బాలీవుడ్ నుంచి హాలీవుడ్‌కు వెళ్లిన ప్రియాంక అక్కడ వరుస అవకాశాలు అందుకుంటూ బిజీగా మారారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తాను తిరిగి బాలీవుడ్‌కు రావడానికి ఎంతో ఆసక్తిగా ఉన్నట్లు చెప్పారు. భారతీయ సినిమాలు ఎప్పుడూ తన హృదయానికి దగ్గరగా ఉన్నాయని అన్నారు. త్వరలోనే ఓ హిందీ సినిమా ప్రకటించనున్నట్లు తెలిపారు. ఇక సిటడెల్ రెండో భాగాన్ని పూర్తి చేసిన ప్రియాంక.. మహేశ్ బాబు – రాజమౌళి ప్రాజెక్ట్‌లో నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి.

# స్టైలిష్ లుక్ లో టిల్లు.. జాక్ పోస్టర్ విడుదల



తొలిఅడుగు,, సినిమా డీజే టిల్లు ఫ్రాంచైజీ చిత్రాల బ్లాక్‌బస్టర్ తర్వాత స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటిస్తోన్న మరో క్రేజీ ప్రాజెక్ట్ ‘జాక్ కొంచెం క్రాక్’. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వం వహిస్తున్నారు. సరికొత్త జోనర్‌లో ‘జాక్– కొంచెం క్రాక్’ మూవీ రూపొందుతోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీవెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై బివిఎస్ఎన్ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా ఏప్రిల్ 10న గ్రాండ్ లెవెల్లో రిలీజ్ కానుంది. ప్రస్తుతం ఈ మూవీ చిత్రీకరణ తుది దశకు చేరుకుంది. ఈ క్రమంలో న్యూ ఇయర్ సందర్భంగా మేకర్స్ అందరికీ విషెష్ తెలియజేస్తూ సినిమాకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. పోస్టర్‌లో స్టార్ బాయ్ సిద్ధు సింపుల్‌గానే కనిపిస్తున్నా స్టైలిష్ లుక్‌లో ఆకట్టుకుంటున్నారు.

# రెండు పవర్‌ఫుల్ పాత్రల్లో రామ్ చరణ్








తొలిఅడుగు,, సినిమా : గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన భారీ బడ్జెట్ చిత్రం ‘గేమ్ చేంజర్’. ఈ చిత్రంలో కియారా అద్వాణీ హీరోయిన్‌గా నటించారు. ఈ సినిమాను అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్ రాజు ప్రొడక్షన్ బ్యానర్లపై దిల్ రాజు, శిరీష్ నిర్మించారు. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ఈ మూవీ జనవరి 10న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ అవుతోంది. తాజాగా ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుని ‘యు/ఎ’ సర్టిఫికేట్‌ను పొందింది. గ్లోబల్ రేంజ్ ఇమేజ్ ఉన్న రామ్ చరణ్‌తో లార్జర్‌దెన్ లైఫ్ సినిమాలను రూపొందించే శంకర్ కలయికలో రాబోతున్న ఈ సినిమా ఎలా ఉండబోతుందనే విషయం అందరిలోనూ ఆసక్తిని పెంచుతోంది. మెగాభిమానులు, సినీ ప్రేక్షకులు సినిమాను ఎప్పుడెప్పుడు థియేటర్‌లో చూద్దామా అని ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే విడుదలైన గేమ్ చేంజర్ టీజర్, నాలుగు సాంగ్స్, వాటి మేకింగ్ చూస్తే వావ్ అనిపిస్తోంది. సినిమాపై ఉన్న అంచనాలు ఆకాశానంటుతున్నాయి. గేమ్ చేంజర్‌ను ఎస్వీసీ, ఆదిత్యరామ్ మూవీస్ సంస్థలు తమిళంలో ప్రొడ్యూస్ చేస్తుండగా హిందీలో ఏఏ ఫిలిమ్స్ అనిల్ తడాని రిలీజ్ చేస్తున్నారు. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్.. గేమ్ చేంజర్ చిత్రంలో రెండు పవర్‌ఫుల్ పాత్రల్లో మెప్పించనున్నారు.

# థ్రిల్ చేసే ‘హిట్ 3’

తొలిఅడుగు,, సినిమా : ‘హిట్ 3’ నాని నటిస్తున్న క్రైమ్, యాక్షన్ థ్రిల్లర్ ‘హిట్: ది థర్డ్ కేస్’. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని నాని యునానిమస్ ప్రొడక్షన్స్‌తో కలిసి వాల్ పోస్టర్ సినిమాపై ప్రశాంతి తిపిర్నేని నిర్మిస్తున్నారు. కొద్ది రోజుల క్రితం కాశ్మీర్ షెడ్యూల్‌ను పూర్తి చేశారు మేకర్స్. తాజాగా విడుదలైన న్యూ ఇయర్ పోస్టర్‌లో నాని రా అండ్ పవర్‌ఫుల్ లుక్‌లో కనిపించారు. ఇంటెన్స్ ఎక్స్ ప్రెషన్ నాని పోషిస్తున్న అర్జున్ సర్కార్ పాత్ర ఫెరోషియస్ నేచర్‌ని తెలియజేస్తుంది. ఈ పోస్టర్ అర్జున్ సర్కార్ జర్నీ, అతని ట్రాన్స్‌పర్మేషన్ పై క్యూరియాసిటీని క్రియేట్ చేసింది. ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి కథానాయికగా నటిస్తోంది. మే 1న ఈ సినిమా థియేటర్లలోకి రానుంది.




# ‘7/జి బృందావన కాలనీ 2’ పోస్టర్ రిలీజ్




తొలిఅడుగు, సినిమా దక్షిణ భాషా చిత్రాలలో కల్ట్ క్లాసిక్ సినిమాగా నిలిచిన వాటిలో ’7/జి బృందావన కాలనీ’ చిత్రం ఒకటి. సినిమా విడుదలై రెండు దశాబ్దాలవుతున్నా, ఇప్పటికీ ఎందరికో అభిమాన చిత్రంగా ఉంది. అలాంటి కల్ట్ క్లాసిక్ చిత్రానికి సీక్వెల్‌గా ’7జి బృందావన కాలనీ 2’ రూపొందుతోంది. శ్రీ సూర్య మూవీస్ పతాకంపై ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రేక్షకులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సీక్వెల్ చిత్రీకరణ తుది దశకు చేరుకుందని నూతన సంవత్సరం సందర్భంగా చిత్ర బృందం ప్రకటించింది. ‘7/జి బృందావన కాలనీ 2’ చిత్రానికి ప్రముఖ దర్శకుడు సెల్వరాఘవన్ దర్శకత్వం వహిస్తున్నారు. కట్టిపడేసే కథాకథనాలు, హత్తుకునే భావోద్వేగాలతో ప్రేక్షకులకు గొప్ప అనుభూతిని అందించేలా అద్భుతంగా ఈ సీక్వెల్ ను తెరకెక్కిస్తున్నారు. మొదటి భాగంలో తన అద్భుతమైన నటనతో ప్రేక్షకుల మనసు గెలిచిన రవికృష్ణ, మరోసారి తనదైన శైలిలో మెప్పించడానికి సిద్ధమవుతున్నారు. ఆయన సరసన అనశ్వర రాజన్ నటిస్తున్నారు.